కత్తిమీదసాం

[కథ]

రుక్మిణీనాథ్

౧

వరలక్ష్మి కొత్తగా కాపరానికి వొచ్చింది. రెండెడ్ల బండి లోంచి వల్లక్ష్మి, దాని తండ్రి రామయ్యా, పెద్దకాపిడి పెట్టా, బుల్లిబుల్లి గుడ్డమూటలూ, బుట్టలూ యింట్లోకి చేరినయ్. వల్లక్ష్మి అత్తగారు కాళ్లు కడుక్కోడానికి నీళ్లిచ్చింది. తాగడానికి మంచి నీళ్లిచ్చింది. వల్లక్ష్మి తన గదిలోకి తన సరంజాం అంతా తీసికెళ్లి సర్దుకుంది. వల్లక్ష్మి నించున్న చోటల్లా ఏదో వెలుతురు, దానిచీర ఆరేసినట్లూ పరిశుభ్రతా. కొత్తకోడలు ఊళ్లోవాళ్లకు చలివిడీ పసుపూ కుంకుమా పంచిపెట్టి మంచిమాట చేసుకోడం అయిపోయింది. రామయ్యాకూడా వోటిరెండు పూట లంటూవుండి 'వెళ్లొస్తానే అమ్మాయీ' అని, రెండువూరు రూపాయలు ఇచ్చి, వెళ్లొస్తా 'నక్కయ్యా' అని బండీ కట్టుకుని వెళ్లిపోయాడు.

వల్లక్ష్మి కత్తిమీద సాంచేసి, మెప్పించుకోవాల్సిన రోజులు వొచ్చేశాయి. చెప్పకుండానే, ముందులేచి కసువూడ్చేది. నీళ్లు చల్లేది, ముగ్గేసేది. అంట్లూ చెంబులూ పనిచేసేదానికి వేసేది. యిల్లు అలికేది. అత్తగారు ముస్తుబట్ట పట్టుకు తయారైతే తనపక్కకు తప్పకపేది, పిడకవిరిచి, కిరసనాయిలుపోసి, అంటించి పొయి రాజేసేది. ఉతకాలిసిన గుడ్డలూ, సబ్బూ పనిచేసే దానికి చేసి, అంట్లూ చెంబులు తోలుచుకుచేది. తల విప్పుకుని, దువ్వుకుని, నీళ్లోసుకుని, చద్దన్నం తినిహచ్చేది. రెండు మూడు రోజులు అత్తగారు వెంకటసుబ్బమ్మగూడా సంతోషించింది. కొత్తకోడలు చెట్టుపరికి పోయి తడిసి నమలకమంచంలాగా కూచ్చోలేదని. వల్లక్ష్మి మొగుడు హనుమంతరావుగూడా ప్రూటోపాలడ్‌ను చూచినట్టు మహా ఆప్యాయంగానే చూచాడు. అనుకోని విధంగా పరీక్ష ప్రారంభం అయింది. మజ్జన్నం భోయినాలు చేసి మొగాళ్లు పైటికంటూ వెళ్లిపోయాక- వెంకటసుబ్బమ్మగారి యింట్లో ఓ చిన్న పెత్తనాలగొడ్డి జరుసుకుంది. దానికి వల్లక్ష్మి హాజరు కాలేదు. నిద్దరపోయేది. కొత్తగా కాపరానికి వచ్చిన ఏ ఆడకూతురు మజ్జన్నం నిద్దరపోదూ? ఐతేనేం, నిద్దరపోటం తప్పు అయింది. ఎవరికి? వల్లక్ష్మి మొగుడు హనుమంతరావుకూ కాదు, మొగుణ్ణి కన్న తల్లి సుబ్బమ్మకూకాదు; పెత్తనానికి వొచ్చిన హనుమాయమ్మకూ, నాగమ్మకూనూ.

"ఏదమ్మా, మీకోడలు రాణివాసం దాటదా యేం?. మాతల్లీ, చూద్దా మనుకుంటే కళ్లు కాయలు కాచినా కనుపించ దేమే మాస్తూ" అంటూ హనుమాయమ్మ అందుకుంది. నాగమ్మకూడా, "సుబ్బమ్మా నీ కోడల్ని కొస్త చూపించవే, మరేం అరిగిపోదులే" అని ముక్తాయింపు కొట్టింది. సాటివారు మాట అంటే పడాల్సిన వొచ్చినందుకు కొచ్చుకుంటూకూడా, అక్కడికి "ఏమోనర్రా? అదీ కొత్తా, నిద్దరోతోంది కాంవుగు' అంటూ సుబ్బమ్మ కోడలివేపే పలికింది.

"ఏం నీకొడుకు రాత్రల్లా నిద్దరోనీడా, మా నేర్చావులేవే తల్లీమాటలూ"అని హనుమాయమ్మ అంటుకోంగానే – నాగమ్మ ఏదో పుల్లవిరుపుమాట ఆనేశి తనవంతు తానూ నిష్కామకర్మచేసేసింది. ఇదంతా వల్లక్ష్మికి తెలియకుండా. అక్కడితో ప్రసంగం మారింది. పూర్ణంబూరెలమీదా, విస్సన్నగారి జగ్గప్ప యింటో కాశీసమారాధనమీదా, వెంకమ్మగారి రాముడి సమత్త శాంతప్పుడు చేసిన పులిహోరమీదా ప్రసంగం మళ్లింది. కొస్త తెలిసి యిచ్చింది. పాపం, మాటలయితే అనేశారు హనుమాయమ్మ, నాగమ్మ. అది సుబ్బమ్మ మనస్సులో ఎలా రోజుకుంటో వాళ్లకూ తెలీదు మర్నాడు యింతే. వాళ్లు రావడం, గదిలో, తలుపులు బిగాయించుకుని వల్లక్ష్మి నిద్దరోతూవుండడమన్నా. అయితే మర్నాడు కొత్తగా వొచ్చిన లక్ష్మీనరసమ్మా, నాగరత్తమ్మా కూడా 'మీకోడలు ఏదీ కోడినా' అంటూ దరువు ప్రారంభించి వెళ్లిపోయారు. మూడోనాడూ, నాలుగోనాడూ యిల్లాగే అయింది.

అయితోనాడు సుబ్బమ్మకు నిజంగానే చున్నతనంవేసింది. మనస్సూ చివుక్కుమంది. ఐనా, యీరాణీ, ఆవేళకు నిద్రలేచి ఏదో కొస్త పనిపాటూ ఏకుచుకోరాదూ? ఉఁ హుఁ. తనూ మాస్తోంది గా. తింగురంగా అంటూ గత్తెలు పుబాయించుకుని నిద్దరోవడమేనాయిరి. సుబ్బమ్మ సాచివేతగా అక్కడికి అని చూచిది. కొస్త మజ్జన్నం నిద్రతగ్గించుకోరాదు టే? అని. ఏమిటోనండీ అత్తయ్యా, నిద్ర వొస్తోందండి! అని,వల్లక్ష్మి మామూలుగా ఆరోజూ నానిద్దరోయింది.

సుబ్బమ్మగారింటో ఆమజ్జన్నం చాలా మంది నిండారు. హనుమాయమ్మ, నాగమ్మ, నాగరత్తమ్మ, రంగమ్మ, లక్ష్మీనరసమ్మా అనుగూ. వల్లక్ష్మి మాట మళ్లీ వొచ్చింది. ఊరగానే పకుకుంది గనక-జెంకనే నిద్ర లేచి వల్లక్ష్మిగూడా వీళ్లదగ్గిరికి వొచ్చింది అపులిస్తూ చిటికెవేస్తూ. సుబ్బమ్మ సంతోషించింది. తనమాట కోడలు విందిగదాని. కథుర్లు విడిక్కడ్డయ్. "ఎవరెన్ని చెప్పినా పనీ పాటలకు, వాళ్ల వెంకమ్మకోడలు రామసీతేనే. అత్తగారిని అల్లామల్లె పూవల్లే పెద్దగోపురపెట్టిమీద కూచోబెట్టి పని చేస్తుంది" అంది లక్ష్మీనరసమ్మ.

"మావూళ్లోనండీ కాపమ్మగారి రాముడూ యింతేనండీ. అది వొచ్చాక అత్తగారు సుఖపడ్డదులే నమ్మండి" అంది వల్లక్ష్మి. నాగమ్మ హనుమాయమ్మ మొఖంచూచింది.

"మరే" అంది లక్ష్మీనరసమ్మ.

"మరే నండత్తయ్యా, కాపమ్మ యింటికెళ్లకుంటే నాపా రోతాను, రాముడు కొచ్చిందీ, యిల్లు కళకళ్లాడిం దత్తయ్యా!" వల్లక్ష్మికి బహు అసూయకంగానే అంది. అత్తగారితో సహా అందరికీ ఇది నచ్చుకుంది.

'పెత్తనం సడేగాని -' బుడ్లల్లో చనురూ మ్యూతేమోయూకూ" అంటూ సుబ్బమ్మ వల్లక్ష్మికి బుద్ధిచెప్పింది. ఎండ మండిపోతూ, బేబుడ్లల్లో చనురా? సందెవేళకాయూ పోయటం? అనుసంటూనే వల్లక్ష్మిదొడ్డోకి వెళ్లిపోయింది. అక్కడకేరిన అమ్మలక్కలు ఎవ్వరూ ఇదేమని అనలేదు. సర్దుకుగిసింది. బుడ్లల్లో చనుకోసి, సందెకసువుచిమ్మి, ముగ్గేసి, ఆరేసినబట్టలు విప్పుకొచ్చి యింట్లో పెట్టి, తలుపువ్వుకుని, నీళ్లోసుకుని, ఉతికినచీరా, తొంగోకాట్టుకుని, అద్దం జాస్తూబొట్టు పెట్టుకుంటోంది వల్లక్ష్మి.

'దేనుగుల్లోకిపోతున్నా, కొస్త అత్తెసరెయ్' అంది అత్తగారు.

"గుల్లోకేనా అత్తయ్యా?"

"ఆఁ,ఏం?"

"నేనూ వొస్తావత్తయా, సరే లెండి, తేపు—వొద్దులెండి" అని వల్లక్ష్మి అంది. రుసుసలాడుతూ సుబ్బమ్మ గుల్లోకెళ్లటం మానాని, తెనే మడిగట్టుకుంది. చిర్రూబుర్రూ మంటూనూవుంది. అత్తగారు ఆరిటికాయ పూచ తిరగమంది పచ్చడికి. గోరుచిక్కుడు కాయలు గిల్లడమూ, ఆరిటిపూచతిరగడమూ, ఆరిటిపువ్వు వొలవడమూ వోపట్టాన తెనులవ్వ పూసలకట్లు కుట్టినంతపని. వల్లక్ష్మి కత్తిపీట తెచ్చి తిరగడం మొదలు పెట్టింది. చక్రంతిరగడం, పీచు వేలికి చుట్టేసుకుని తీయడం, వరసగా చక్రాలు తిరిపోసింది. రేకులాంటి మంచినీళ్లగ్లాసుగానీ, బియ్యం కొలుచుకునే పాలడబ్బాగానీ తెచ్చి వరసగా పేర్చిన చక్రాలమీద పెట్టి నొక్కుసుకుంటూ పోతే తేలికే. ఆడేస్తూంది వల్లక్ష్మి. 'అయ్యో, నాతల్లి! చెప్పకపోక కొస్తపని చెబితే-మామ్మా, అంతయిదా' అంటూ సుబ్బమ్మ అనుకుంది.

'ఇల్లాచేస్తే సుఖపు అత్తయ్యా' అంది వల్లక్ష్మి.

"చాల్పాలు నేర్చావులే మాటలు"

"మావూళ్లో కుటుంబమ్మగారి కొమరూ యిల్లాగే చేస్తుంది. ఫస్టుగా వుంటుం దత్తయ్యా" అంది వల్లక్ష్మి.

అత్తగారు అగ్గయిగూడా తమాయించి, చేతిలోచేతిలోది పుళాకుక్కని, తనే తరుక్కుంది. వల్లక్ష్మి చేతులు దులుపుకుని, గదిలోకి వెళ్లింది. హనుమంతరావు వొచ్చాడు. 'అట్లు వున్నావేం?' అంటూ. ఎల్లా వున్నానని వల్లక్ష్మి అంటున్నా...పొగలుతా ఎంత చెంబేలాగైనాసరే పనిచెయ్' కొస్త సాయింత్రానికి మోడ ముచ్చటగా వుంటూనూ అన్నాడు.

తన తల్లికి హాడలుగూ పగలు మానినాయనం ముత్తెగువలేమం, రాత్రి తినకు దేని కారాణి శేమం. ఎవరి అవసరంకోడల్లు దేయవద్దూ.

ముక్కాలిపీటమీద శుభ్రంగా వెలుసుతూన్న లాంతరుపెట్టి, విస్తళ్లుపరిచి, పీటలు వేసింది వల్లక్ష్మి. వొచ్చినచుట్టమూ, తన మొగుడూ కూచ్చుంటారు. తాను దూరంగా వుంది.

"ఇదుగో ఇల్లావొచ్చి, కొస్త ఈధారం తీశెయ్" అంది.

వల్లక్ష్మి ధారం తీశేకింది, అత్తగారు వడ్డించింది. చుట్టమూ హనుమంతరావు భోం చేస్తున్నారు. తాను మజ్జిగ వొడ్డించడానికి తిరుగాడుతున్నది.

"అట్లానుంటోకపోతే — కొస్త ఉప్పు వెయ్‌రాదూ—"

"మడిలో వుందిగదా అని పూరుకున్నా నత్తయ్యా"

"మాటకుమాట చెప్పావుగదా, ఇహానే వేసుకుంటాలే అమ్మా"

వొచ్చిన చుట్టాల దగ్గిరకూడా తలవొంపుట!

గదిలో తలమలపాకుల చిలకలువేసుకుంటూంటే హనుమంతరావుకు డెక్కపట్టింది. వల్లక్ష్మిమొగుడివేపు రాస్తోంది. ఇదవవుక్కడ. పైగా వీధికేసి కిటికీలేమో. సరీగ్గా కిటికీ తలుపులు తెరవడానిక్కూడా భయపేస్తుంది.

"అమ్మ, అమ్మ" అంటున్నాడు హనుమంతరావు.

వల్లక్ష్మికి నవ్వొచ్చి, డెక్కపట్టేవారు తాంబూలం వేసుకోకపోతేనేం? అంది హనుమంతరావుకు చిన్నతనంవేసింది.

"మావూళ్లోనండి. అచ్చంగా మీకు మల్లేనండి. నీతమ్మగారి అంజనీలు. పాపం, తిమిలపాకులు వేసుకుంటాడు. డెక్కపట్టి అపహోపాలు పడతాడు" అంది.

యింకో మొగాణ్ణితనతో పోలిస్తే మొగ అహంకారం వూరుకుంటుందా?

"ఇల్లాగే వీపు రాచావా, పాపం" అన్నాడు.

"అవేం మాటలండీ! ఎవడికో డెక్కపడితే నేనెందుకు రాస్తానూ" అంది వల్లక్ష్మి.

ఇది గమనించలేదు హనుమంతరావు. లేచి వెళ్లి మంచినీళ్లు తాగి, గుండెల్లోంచి కొండ దిగినట్టయితే- ఉడ్డు కుడుచుకుని వొచ్చి పడుకున్నాడు.

వల్లక్ష్మి మావూళ్లో అనే పల్లవి మానలేదు. ఆ పల్లవీ, చరణాలూ వినడం అంటే ఏదో మహాబాధగా అత్తారూ రాచి రంపాన పెట్టటమూ మానలేదు.

వారం ఫదిరోజులు వుంచుకుని పంపిస్తానంటూ రామయ్య వొచ్చాడు. ఆరోజు రాత్రి భోజలదగ్గిర "మరీ పచ్చి అన్యాయం అన్నయ్యా,ఇవతల చెంబు అవతల పెట్టదు." అంటూ సుబ్బమ్మ పితూరీ చేసింది.

"కొత్త మరీ, సర్దుకోవాలి,దిద్దుకోవాలి" అని రామయ్య అన్నాడు. వల్లక్ష్మికి కళ్లంబడి నీళ్లు వొచ్చై. ఆరాత్రే హనుమంతరావు గదిలో సిగిరెట్టు వెలిగించి ముక్కులాకోటా పొగవొదులుతూ ఉక్కిరి బిక్కిరయ్యాడు. వల్లక్ష్మి మొగుడివేపు రాచింది, ప్రేమగా.

"మీ వూళ్లో ఎవరూ సిగిరెట్టుకాల్చరూ? అన్నాడు.

"రామారావు మేస్టారూ కాలుస్తారు. ఉక్కిరి బిక్కిరీ బొతాయ" అంది.

"ఉఁహూఁ!" అని, "వీపురాచావా?" అన్నాడు.

"ఛీ, యేమాటలండీ" అంది వల్లక్ష్మి.

2

తెల్లారగట్టే వెళ్లింది పుట్టింటికి వల్లక్ష్మి. వెళుతూంటేనే కంకరరోడ్డు లేకపోడం, పూటీగోతుల్లో బండీ ఎగుడుదిగుడు అయ్యేట్టుండడం వల్లక్ష్మికి కనిపించింది. ఎలిమెంటరీ స్కూలులోంచి పిల్లలు పలకా పుస్తకాలూ పుచ్చుకుని ఎగిరెగిరి గంతులేస్తూ వొస్తున్నారు. ఉతికిన బట్టలు బుజానవేసుకుంటూ, మంచినీళ్ల బిందెమీద బుజానెట్టుకుని తడి చీరలతో ఆడాళ్లు చెమవుమంచి యింటికొస్తున్నారు.

రెండెడ్లబండీ యింటిదగ్గిర ఆగింది. ముందుతండ్రీ, తమా సిగాను బుల్లి తమ్ముడు ఎగురొచ్చి, "అక్కైక్క అక్కైక్క" అంటూ చంకకెక్కాడు. చెల్లెలు పరిట్లోకి ఎత్తుకుని పిల్లల్లి పట్టేదానికి మల్లే దగ్గిరికొచ్చింది. దూరాన పెద్దతమ్ముడు బల్లోనిచొచ్చి పుస్తకాలు విరిచి ఎగురొచ్చాడు. పక్కయింటి పిల్లలూ తన పెద్దచెల్లెలూ చద్దన్నం తిని,

"వొక్కాక్క చెలియా?

రెండూ రెంటన్నా,మూడు ముచ్చిలికా" అంటూ ఆడుతున్నారు.

ఇవీలో అత్తారియిల్లూ, చక్కనిరోడ్డు, విధీ విరామయేలేకుండా తిరిగే జట్కా బళ్లూ, ఊరేగింపు మేళాలూనుర్తుకొచ్చె పాపం, వారు ఆఫీసునుంచి సరాసరి యింటికొస్తున్నారో, తిను లేకుగదా అని షికారు వెళ్లి నెమ్మదిగా యింటికొస్తున్నారో?

అత్తగారు పాపం, పెద్దడ, కందులు వేయించుకోవాలనిగూడా అంది. వొక్కత్తే యేంగిజాటుపడుతోందో?

"ఏమేఁఅమ్మా, మేం జ్ఞాపకం వున్నామా? అంటూ తల్లి పలకరించిరించింది.వల్లక్ష్మి కళ్లల్లో నీళ్లు అపుకుంది. అంతా భోజనాలైనాకకూచ్చున్నారు. వల్లక్ష్మి వొచ్చిన సట్టుందే! వల్లక్ష్మేనా! జ్ఞాపకంవున్నామా? అంటూ చుట్టూపక్కల యిల్లవాళ్లు వొచ్చారు. లోకాభిరామాయణం విడిపడ్డది.

మాటల్లో-లాంతరు గ్లాసులు పగలడం సూటవొచ్చింది. "మా అత్తగారే అమ్మా, పేడ పెట్టేలాంతర్లగ్లాసు తుడుస్తారే-ఎంత కొట్టాస్తూ వెలుతురొస్తుందనీ-కొత్త దవ్వేనే" అంటూ వల్లక్ష్మి అందుకుంది తల్లి నవ్వుకుంది. గానీ, పెత్తనానికొచ్చిన ఆనిడ గమత్తుగా చూచింది. "యింకా యేం చేస్తుందే మీ అత్తగారూ?" అంది సీరియస్సు.

"అవిడంత మంచిది లేదే అమ్మా. చీమలాగా నెమ్మదిగా నడుస్తుంటే. వొక్కర్నీ మాట అంటే, పడతే—" అని అంది వల్లక్ష్మి.

తల్లినవ్వలేదు. శామమ్మగూత్రం ముక్కుగూర్లు ఎగరేసుకుంది.

"మీ ఆయకో" అంది అన్నపూర్ణమ్మ.

"ఊరు, పోండ్రా" అని వల్లక్ష్మి అక్కడినుంచి లేచి వెళ్లింది.

సాయింత్రం తమ్ముడు బల్లోంచివొచ్చి పుస్తకాలు పారేశి ఎక్కడికో వెళుతున్నాడు. "నీళ్లోసుకోవుత్రా" అంది వల్లక్ష్మి. "ఇప్పుడేం నీళ్లే?" అన్నాడు తమ్ముడు. "మీబావా, వాళ్లూ యింటికి సాయింత్రం రాగానే నీళ్లోసుకుంటారు. సుబ్బరంగా వుండద్రుట్రా"అని అంది. తమ్ముడు దీనికి బత్తీ నీళ్లు వొంటపట్టేయి అని చక్కాపోయినాడు.

యిల్లాగే నాలుగురోజులు గడిచింది. కజ్జికాయలు చేసేప్పుడు పూర్ణంలో తన అత్తయ్య యేలక్కాయలు వేస్తారంటే-తల్లికి యేమిటో నామోషీ. భోజనాలైనాక తాంబూలంవేసుకోటం హాయి అంటే తండ్రికి ఎందుకో నామోషీ. రోజూ రెండుపూటలా నీళ్లోసుకోవాలంటే తమ్ముడికి నామోషీ. తాను రెండుపూటలా నీళ్లోసుకుని, శుభ్రంగా దేముడిసుల్లోకిపోయి, అమ్మనారిదగ్గర "తల్లీ, మావారు పాపం వొక్కరూ యేం చేస్తున్నారో, వారిని కాపాడు" అని మొక్కుకునిరావడం,ఊళ్లో అమ్మలక్కలకూ చెల్లెలికీ నామోషీ. ఇవి ఎందుకో, అసలేమిటో వల్లక్ష్మికి తెలీనేలేదు.

వారంరోజులూ అయినై. తండ్రి మళ్లీ తీసుకెళ్లి అత్తింటో దిగబెట్టివొచ్చాడు.

3

వల్లక్ష్మి మళ్లీ అత్తారింటి కొచ్చింది. తండ్రి యింటికి పోబోతూ, నాలుగు రూపాయలు చేతికిచ్చి "అవిడచేతికందుకుని పనులు చేయాలమ్మా! పేరు తెచ్చుకోవాలి" అని చెల్లాడు. తను తనలో లేదు ఆమాట తండ్రి అంటూవుంటే—,

ఇక్కడ రోజులు చెళ్లమారిపోతూనే ఉన్నయ్ అత్తగారిని అట్లా కూచ్చోబెట్టి తానే సుఖస్తమూ చేసేది వల్లక్ష్మి. కొత్తగనగ, వీధిలోకి వెళ్లి పంపునీళ్లుమాత్రం తెచ్చేది కాదు అంతే.

'మంచినీళ్ల నుండి వుందిగా అమ్మా' అంటూ తన అత్తగారు తన్నుతాను లోపవకట్టుకుని పెత్తనాలపథ తీర్చినప్పుడు అన్నది. వల్లక్ష్మి పట్టుపట్టి పగటినిద్ర చంపుకుంది. బండెడు చాకిరీ. రాత్రిపగలూ తెక్కలు విరుచుకుంటోంది.

మనస్సులో పొరుపులు అంటూ పుట్టకనే పోవాలి.ఆకాస్తా అయిదో.ఇహా కలియవు. దిక్కుమాలిన మనస్సు మైనమూ లక్కాకాదు. విరవడానికీ అతికడానికీ. అందులోనూ 'అవస్థా పూజ్యతేరామ!' అన్నట్లు మనిషి తాను నిలబడ్డ పెట్టుమీద నించే మాట్లాడాలి. ఏకాస్తా తెలికినా, యింకా యేమన్నా వుందా? అత్తగారి కొంగు తొలిగిందన్నా తప్పే, తొలగలేదన్నా తప్పే. ఊఁ అంటే మఱపేకు. నారాయణా అంటే బూరుమాట. ప్రపంచధర్మం.

తను ఏంచేస్తే ఏంతప్పో అని వల్లక్ష్మి? భయంపట్టుకుంది. కారణం మొగుడు చెంపఫగిలేట్టుకొట్టాడు. తానేం పసిపిల్లా? దెబ్బలు పడడానికి? ఇంతకీ తనేంచేసింది? బజారునుంచి తెచ్చిన పెసరపప్పు పీటమీదపెట్టుకుని రాళ్లు ఏరుతోంది. చాటుతో చెరగలేదుట.

ఇది జరిగిన మొన్నాడు వల్లక్ష్మి తల్లి కొస్త కొబ్బరి లవుజు, పదిపన్నెండు లడ్డుం ఏబూచేశి, ఆపూరి వారూ వల్లక్ష్మికి చుట్టనూ కొస్తు, తే ఆయన చేతికిచ్చి, అమ్మాయికిచ్చి, అమ్మాయిని మూడి వగ్గూ ఆగ పంపింది. మజ్జన్నం చాట్లో అమ్మలక్కలు సభ తీర్చినప్పుడు ఆయట్టం వచ్చాడు. మాటాయిచ్చాడు. కాశిని మంచిశీళ్లు తాని, భోగాగక్షేమం విచారించి వెళ్లొస్తానమ్మ అని, మీవాళ్లకేమన్నా కళుగ్లు చెప్తావా? అన్నాడు వల్లక్ష్మి ఏమిటైనా,ఏమీలేదన్నాక వెళ్లిపోయాడు.ఆయట్టం ఎవరంటూ పూలలూ పాలలూ తీసింది పభ. తనకు చుట్టం అని చెప్పింది. ఆయన్ను చూడగానే అమ్మ, నాన్న చెల్లెళ్లూ, తమ్ముళ్లూ, దొడ్డో అవ్వ, ఆవ్వ మూడు అనీ గుస్తు కొచ్చాయి. తన స్నేహితురాండ్లు అన్న పూర్ణ వాళ్లూ గుస్తు కొచ్చారు. అంగర్నీ అడిగింది. యిది సగ్గవాకిక్కంటకం అయింది.

మీ వూరి విశేషాలేమిటి? సభ ప్రశ్నించింది వల్లక్ష్మిని.

అంతా బాగా అన్నారంది. సభ తృప్తిపడ్డేశు. అందరూ అమ్మలక్కలూ ఎవరి దారిన వెళ్లాక, మూటతెచ్చి అత్తగారి సుంగునిచ్చి, అత్తయ్యా ఇవి మా అమ్మ పంపింది. ఎవరెవరికి పెడ్దాం? అంది.

"ఏమోనమ్మా, పంగనామాలిలాగా నన్నడుగుతాశేం, నేనొకత్తెనున్నానని యిప్పుడైనా కున్నానా?" అంటూ అత్తగారు సాధించి అక్కడినుంచి లేచి పోయింది. రాత్రి హనుమంతరావుతోనూ తెప్పింది. అంతకు ముందే పన్నెలు చిన్నెలుగా సుబ్బమ్మే హనుమంతరావుకు ఇరవంతా ఎక్కించింది. మాటలకు ఆట్టే విలువవుండదు. వ్యాఖ్యానబలం కొప్పదు. అప్పుడు ఎన్నెన్నిరకం సుస్తోనో గాని, ఆమహావాక్యం చిత్రించకోరు ఖర్మ. హనుమంతరావు వల్లక్ష్మిని శంకించాడు. ఇక్కడ మేం ఏమీ గతికొలిపోతేదే అన్నాడు. కోర్టులో విచారిస్తున్నట్లు. నీపు యిష్టం అయితే అవి యిక్కడే చేసుకోకపోయూనా? అన్నాడు.

పోనీ, చేసుకోకపోడం ఎల్లాగో తెలీకపోతే మాఅమ్మ వడిగితే చెప్పదా అన్నాడు. ఆ తెచ్చినాయన ఎవ? రన్నాడు. ఆంజనీలా? రామారావా? అన్నాడు. ఆయనకేంపట్టింది నీపు తేవడానికి? అన్నాడు. మీకేం సంబంధం? అన్నాడు.

భార్యలను అనుమానించడంకూడా ధర్మలప్పసుతోమంకాబోలు. పాపం, మొన్న చెల్లినప్పుడు ఎంత సంతోషపెట్టావో, ఆయన ఆగలేక, బజారులో కొనుక్కొచ్చి కథకల్పించి, యిచ్చి, నిన్ను మాశిపోయాడన్నాడు.

పేచీ అంటే పల్లి తాను ఛస్తుందో అవన్నీ అని, తాను ఏడుస్తుంటే — ఏం పగలే, ఎంత సంగనాచివే — అని అటు తిరిగి పడుకున్నాడు. పోపాద్దో యిదా కా వల్లక్ష్మి లోపల్లోపల ఏడుస్తూనే మేలుకుంది. తెల్లారి మామూలే తెనకళ్లు మాయాల్లాగా వాచినై రెండుమూడురోజులు గడిచెయ్. ఏకో మామూలుగా వొచ్చే 'శంకర జయంతి' పేరుచెప్పి. వల్లక్ష్మిని పుట్టింటికి తీసుకెళ్లి దిగబ్బాడు హనుమంతరావు. మనస్సు విరిగినతల్లి సలహా వుండకుండా వుంటుందా?

4

అక్కడ వల్లక్ష్మికి దివదినగండంగా వుంది. గుల్లోకెళ్లినా అమ్మలక్కలు ఎక్కిరించారు. ఎల్లా [illegible] వొచ్చాయంటూ. 'కొట్టారు' అనితను చెప్పుకున్నప్పుడు తల్లి చెలించినా, ఏమీ పైకి అనలేదు.

లోపల్లోలోపల తనకే అనుమానంగావుంది. మొగుడు యిక ఏలడేమో అని. నుడ్లనీరు నీరు గుడ్లసుక్కుకుంటూ రోజులు వెళ్లమార్చవలసివచ్చింది. పేరంతానికొక్కడా తన్నుసరిగా పిలుస్తున్నట్టు లోచడంలేదు. ఐతే, వొక్క మనస్తాపంమాత్రం పనిచేస్తున్నది. అత్తారింటిల్లూ, అత్తా, భర్తా, ఇవే ఆమెకు ఎప్పుడూ. ఏప్రపంచం వొచ్చినా. 'మా అత్తారింట్లోనే అమ్మా' అంటూనే ఎత్తుకుంటుంది. తల్లిగ్గూడా వస్తూలో ఏవవాళ్లో తెలీలేదు.

5

హనుమంతరావుకు వల్లక్ష్మి అంటే పుట్టెడు అభిమానమూవుంది. ప్రెద్దానికి తనమా తనవైపు హక్కినీ వెనకేసుకుపరాక, యింకా ఆమురికి ఊసూ, అక్కడి మనుష్యులూ మరవలేమో అనీవుంది. వోవేళ, ఆ మురికి ఊరే జన్మలో మరవలేని సంతోషం వయస్సుకు తగట్టల్లా వల్లక్ష్మికి యిచ్చింది అనీ అనుమానం. యిబ్బుల్లిని చూడ్డానూ? ముఖం తెంచేసుకుని కూర్చుమన్నాంటి తల్లి.

వోరోజు తన అత్తారూరి అబ్బాయి బజారులో కనిపిస్తే- పిలిచి నిలబెట్టాడు రామమంతరావు.

పాపం, ఆపసివాడికి యీ 'పాలిటిక్స్' ఏమీ తెలియవు. పెద్దవాళ్లకుకూడా సమంగా తెలియనేమో?

"మారేరో మంత్రివారండీ దాన్ని" అన్నాడా అబ్బాయి.

'దాన్ని' అన్నందుకు కిట్టంవేసింది గానీ, సరిపెట్టుకుని, 'యేంయేం' అన్నాడు హనుమంతరావు. తెలిసిగా కాఫీహోటలుకోకి అతన్ని కూర్చుకుకూకోలాక్కల్లి, మైసరపించి కూర్చోపెట్టున్నాడు.

"కాపరానికి వొచ్చింది మొదలూ, యేపేరెత్తు, మా అత్తారే అమ్మాయిల్లాదక్కగా చేస్తారే-మావారే రెండుపూటలా స్నానంచేస్తారే, మాఅత్తారింటోనే అమ్మ రెండుపూటలా భోంచేసే తాంబూలంవేసుకుంటారే అంటూ అది మందలేకుతుందామె. కొత్తలో వింతగానీ, తరువాత పాపం,వాళ్లవాళ్లే యిదేనో మీరు పెట్టినమంత్రం అనుకున్నారు, అని తేల్చేశాడు.

"మరి యిక్కడుంటే – అక్కడి కోభే చెయుకుందే?"

"ఏమో, దానికి ఇక్కడ మీదగ్గిరుంటే— పుట్టిల్లూ పుట్టిన ఊరూ, అక్కడి కెళితే ఇక్కడ మీరూ కాబోలు. అంతా చెప్పకుంటారు: రోజూ గడికెళ్లి అమ్మవారిని, మావారిని పాపం, వొక్కరూ ఎలావుంటున్నారో, జాగర్తగా కాపాడు తల్లీ అంటూ మొక్కుకుంటుందిట.అన్నాడా అబ్బాయి. వాళ్లయింటో అనుకున్న మాటలే ఆ అబ్బాయీ చెప్పాడు.

హనుమంతరావు వొక్క డెబ్బని సిగిరెట్టు అంటించి రెండోసుక్కలోనేపారేశి-ఆ కుర్రాణ్ణి లేవకొట్టి, దబదబా జట్కాబండి కుదుర్చుకున్నాడు అత్తారూరికి – భార్యను తీసుకురావటానికి.

రీటా

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును.

వేనకువేలువాడి గుణమును పొందియున్నాను. మీరు కూడానేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిబోట దొరకును
వెల సీసా 14 అణాలు.

ఆంధ్ర, తమిళ, కన్నడతారల ప్రశంసలు

ఆంధ్ర తారలు

కన్నాంబ

రీటా నాకు పరిపూర్ణమైన తృప్తి కలిగించినదని తెలుపుటకు మిక్కిలి సంతోషముగానున్నది. అది నిజముగా అమోఘమైనదని.

పుష్పవల్లి

నాకు సుమారు ఒక సంవత్సరము నుండి తలవెంట్రుకలు బాగుగ ఊడిపోవుచుండెను. రీటా వాడినప్పటినుండియు తలవెంట్రుకలు రాలుట తగ్గిపోయినది. రీటా నా కురుల సౌందర్యమును కాపాడుటకు బాగుగ పనిచేసినది. ఇది చాల శ్రేష్ఠమైన హెయిర్ టానిక్ అని నా అభిప్రాయము.

మహాలక్ష్మమ్మారి

రీటా మంచి సువాసన కలిగి,వాడినవారికి ఎంతో చల్లదనమును చేకూర్చును.ఇక మీదట ఎల్లప్పుడు రీటానే వాడవలయునని నేను ఒక నిశ్చయమునకు వచ్చితిని.

కృష్ణవేణి

నేను రీటా కొంతకాలమునుండి వాడుచున్నాను. రీటా చక్కని సువాసన కలిగి, మనస్సునకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలవెంట్రుకలను రాలకుండజేసి, కొత్త వెంట్రుకలను పెంచుటకు రీటా సాటిలేని హెయిర్ టానిక్ అని నిస్సందేహముగ చెప్పగలను. విదేశములనుండి వచ్చు హెయిర్ టానిక్‌లకు రీటా ఏమాత్రం తీసిపోదని నా అభిప్రాయము.

తమిళ తారలు

ఆర్. పద్మ

నా ముఖసౌందర్యమును పెంపొందించే నల్లని, నిడుపాటి వెంట్రుకలకు రీటా హెయిర్ టానిక్ యేకైకకారణము. స్వల్ప కాలములోనే నా తలవెంట్రుకలకు రీటా అద్భుతముగ గుణము నిచ్చినది. రీటా నా వెంట్రుకలకు తళతళలాడు నల్లని మెరుగును ఇచ్చుటయే గాక, వెంట్రుకలను బాగుగ పెరుగునట్లు చేసినది. శిరోజాభివృద్ధిని కోరు సోదరీమణులకు గట్టి నమ్మకముతో రీటా సిఫారసు చేయగలను.

ఎం. కే. మీనలోచని

రీటా ఉపయోగించుటవలన తలవెంట్రుకలు రాలుట పూర్తిగ నిలచినది. ఇప్పుడు కొత్త వెంట్రుకలుకూడ పెరుగుచున్నవి.

వి. లక్ష్మీకాంతం

రీటా ఉపయోగించిన తరువాత నా తల వెంట్రుకలు రాలుట తగ్గి, కొత్త వెంట్రుకలు ఒత్తుగ పెరుగుచున్నందులకు చాల సంతోషముగ నున్నది. రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని నా దృఢమైన నమ్మకము.

కన్నడ తారలు

జయలక్ష్మి వరదాచారి
బి. ఏ., (ఆనర్స్.)

నేను రెండు మాసములనుంచి రీటా వాడుచున్నాను. రీటా తలవెంట్రుకలను రాలకుండ చేయుటయేగాక, ఈ కొద్ది కాలములోనే క్రొత్త వెంట్రుకలను చక్కగ పెంచుటకు ఎంతో తోడ్పడినది. కొత్త వెంట్రుకలను పెంచుటలో రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని చెప్పుటకు సందేహములేదు.

లక్ష్మీబాయి

నేను కొంతకాలము ను